DEET
Digital Employment Exchange of Telangana

# తెలంగాణ ప్రభుత్వం
## పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ



గౌ॥ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు
ఉప ముఖ్యమంత్రివర్యులు, ఆర్థిక, ప్రణాళిక
మరియు విద్యుత్ శాఖామాత్యులు



గౌ॥ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు
ముఖ్యమంత్రివర్యులు



గౌ॥ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు
సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్
పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు
శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు

# DEET

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ



## DEET - లక్ష్యం

ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలు మరియు విద్యా సంస్థల సమన్వయంతో ఉద్యోగార్థులకు మరియు ఉద్యోగదారులకు మధ్య అంతరాన్ని తగ్గిస్తూ సమయానుకూల వాస్తవ సందేశాలతో తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగార్థులకు ఉపాధి అవకాశాలను అందించడానికి నెలకొల్ప బడినది ఈ **AI** ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్.

## DEET - ప్రయోజనాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నేతృత్వంలో పరిశ్రమలు & వాణిజ్య శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాలను పెంపొందించడం
- ఇది ఉద్యోగార్థులకు మరియు ఉద్యోగదారులకు మధ్య ఒక వారధిగా పనిచేస్తుంది.
- ఈ AI-ఆధారిత ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, ఉద్యోగార్థుల నైపుణ్యాలతో ఉద్యోగ అవకాశాలను సరిపోల్చుతుంది.
- ఇది ఉద్యోగార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య శిక్షణా సంస్థల సమాచారాన్ని అందిస్తుంది.
- ఈ ప్లాట్‌ఫారమ్ ఉద్యోగార్థులకు, ఉద్యోగదారులకు పోస్ట్-ఎన్‌రోల్‌మెంట్ సేవలను అందిస్తుంది.
- ఇది రెజ్యూమ్ తయారీలో ఉద్యోగార్థులకు సహాయం చేస్తుంది.
- ఉద్యోగార్థులు మరియు ఉద్యోగదారుల ఇద్దరి స్థానం ఆధారంగా ఉద్యోగ నోటిఫికేషన్‌లు రూపొందించబడతాయి.
- ఈ ప్లాట్‌ఫారమ్ అందుబాటులో ఉన్న ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌ల సమాచారం అందిస్తుంది.
- ప్రైవేట్ రంగంలోని ఉద్యోగ నియామకాలకై ఈ ప్లాట్‌ఫారమ్ సమర్థవంతంగా పనిచేస్తుంది.
- ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా జాబ్ మేళాలు విజయవంతంగా నిర్వహించబడతాయి.
- ఈ ప్లాట్‌ఫారమ్ నైపుణ్య అంతరాలను తొలగించడలో, ఉపాధి పోకడలు మరియు శ్రామిక శక్తి అవసరాలను గుర్తించడంలో సహాయపడుతుంది.



## DEET -ఉద్యోగదారుల ప్రయోజనాలు

- విభిన్న రకాల నైపుణ్యం మరియు అర్హత గల అభ్యర్థులతో అనుసంధానం.
- కేంద్రీకృత ప్లాట్‌ఫారమ్ ద్వారా నిరంతర నియామక ప్రక్రియలు.
- పరిశ్రమ-నిర్దిష్ట నైపుణ్యాల అవసరాలను తీర్చడానికి తగిన శిక్షణా కార్యక్రమాలు.
- జాబ్ మేళాలు మరియు రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లలో పాల్గొనే అవకాశం.
- జాబ్ మార్కెట్ ట్రెండ్‌లను పర్యవేక్షించడానికి రియల్ టైమ్ డేటా అనలిటిక్స్.
- జాబ్ పోస్టింగ్‌ల ద్వారా ఉద్యోగదారులకు మెరుగైన ప్రాముఖ్యత.
- అభ్యర్థికి ఉద్యోగ ఎంపిక విధానంలో మరియు ప్లేస్‌మెంట్ ప్రయత్నాలకు నిరంతర మద్దతు కొనసాగుతుంది.

## DEET - ఉద్యోగార్థుల ప్రయోజనాలు

- వివిధ పరిశ్రమలలో విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలకు ప్రాప్యత.
- ఉచిత రిజిస్ట్రేషన్, జాబ్ ఫెయిర్‌లు మరియు రిక్రూట్‌మెంట్ ఈవెంట్‌లలో పాల్గొనడం.
- మార్కెట్ డిమాండ్‌లకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ కార్యక్రమాలు.
- నైపుణ్యాలు మరియు అర్హతల ఆధారంగా వ్యక్తిగతీకరించిన ఉద్యోగ సిఫార్సులు.
- ఉద్యోగ అవకాశాలు మరియు అప్లికేషన్ స్థితిగతులపై నిజ-సమయ నవీకరణలు.
- రెజ్యూమ్ బిల్డింగ్ మరియు ఇంటర్వ్యూ తయారీకి మద్దతు.
- ఉద్యోగదారులు మరియు పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్కింగ్ అవకాశాలు.

## DEET - కళాశాలలు/సంస్థల ప్రయోజనాలు

- శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఉపాధిని మెరుగుపరచడం.
- DEET సహకారంతో సంస్థకు ప్రాముఖ్యత పెరుగుట.
- పరిశ్రమల అనుసంధానంతో, ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడం.
- ఉద్యోగ మేళాలలో పాల్గొనే అవకాశాలు, ఉద్యోగదారులతో విద్యార్థులను కలపటం.
- జాబ్ మార్కెట్ ట్రెండ్‌లపై, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించటం.
- విద్యా సంస్థల భవిష్యత్ వృద్ధి కోసం, విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లు అందించడంలో మద్దతు.

## DEET - ఉద్యోగార్థుల నమోదు ప్రక్రియ



గూగుల్ ప్లే స్టోర్‌కి వెళ్లండి
↓
యాప్‌ని డౌన్‌లోడ్ చేయండి
↓
ఉద్యోగార్థిగా సైన్ అప్ చేయండి
↓
పేరు, ఇంటిపేరు, మొబైల్ నెం., మెయిల్ ఐడి, పుట్టిన తేదీ, లింగం, విభిన్న వికలాంగులు, సామాజిక స్థితి, చిరునామా వంటి ప్రాథమిక సమాచారాన్ని పూరించండి
↓
అత్యున్నత అర్హత, సంస్థ, పాఠశాల విద్య, తెలిసిన భాషలు, నిర్దిష్ట ప్రాంతం, అనుభవం, విద్య, నైపుణ్యాలు మొదలగు ప్రొఫైల్ సమాచారాన్ని పూరించండి
↓
దరఖాస్తును సమర్పించండి

## DEET - ఉద్యోగార్థుల నమోదు - తర్వాత ప్రక్రియ



యాప్ లాగిన్ చేయండి
↓
మెనూకి వెళ్లండి
↓
ఉద్యోగాలను అన్వేషించండి → సరిపోలే ఉద్యోగాలను తెలుసుకోవడానికి
↓
నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు → అందుబాటులో ఉన్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాల గురించి తెలుసుకోవడం
↓
ఖాతా → ఇప్పటికే ఉన్న ప్రొఫైల్‌ల నవీకరణ
↓
కార్యాచరణ → ఆమోదించబడిన ఉద్యోగాల సంఖ్య
↓
సంభాషణలు → ఆమోదించబడిన ఉద్యోగదారులతో సంభాషణలు
↓
ఇంటర్వ్యూలు → షెడ్యూల్ చేయబడిన ఇంటర్వ్యూలు
↓
సమాచార ప్రసారం → DEET నుండి వెలువడే ప్రకటనలు

## DEETక - ఉద్యోగార్థుల ఇంటర్వ్యూ ప్రక్రియ - (ప్రొఫైల్ సమర్పణ తర్వాత)

ఉద్యోగాలను అన్వేషించండి
↓
ఆమోదించుట(√) / తిరస్కరించుట (X)
↓
ఉద్యోగదారునితో సంభాషణలు
↓
ఉద్యోగదారుడు నిర్దేశిత ఇంటర్వ్యూ
↓
నిర్దేశిత ఇంటర్వ్యూ
↓
నిర్దేశిత ఇంటర్వ్యూను ఆమోదించుట
↓
ఇంటర్వ్యూ అనంతరం ఉద్యోగదారుడు ఆమోదించుట / తిరస్కరించుట
↓
ఉద్యోగార్థుని ఎంపిక
↓
ఉద్యోగంలో చేరికవివరాలు
↓
ఉద్యోగంలో చేరుటకు అంగీకారం / అనంగీకారం
↓
ఉద్యోగ నియామక పత్రం

## DEET - ఉద్యోగదారుల నమోదు కోసం



గూగుల్ ప్లే స్టోర్‌కి వెళ్లండి
↓
యాప్‌ని డౌన్‌లోడ్ చేయండి
↓
ఉద్యోగదారునిగా సైన్ అప్ చేయండి
↓
పేరు, మొబైల్ నం. కంపెనీ పేరు, కంపెనీలో పాత్ర వంటి ప్రాథమిక సమాచారాన్ని పూరించండి
↓
పేరు, మొబైల్ నంబర్, కంపెనీ పేరు, కంపెనీలో పాత్ర వెబ్‌సైట్, ప్రాంతం, స్థాపించిన సంవత్సరం, కంపెనీ గురించిన వివరాలతో ప్రొఫైల్ పూరించండి
↓
దరఖాస్తును సమర్పించండి



## ఉద్యోగదారుల - జాబ్ పోస్టింగ్ ప్రక్రియ

| | |
|---|---|
| ఉద్యోగాన్ని ప్రకటించండి | |
| ఉద్యోగ శీర్షిక | మార్కెటింగ్, అకౌంటింగ్, బ్యాంకింగ్, BPO, మొదలైనవి. |
| ఖాళీలు | |
| అర్హతలు | అవసరమైన డిగ్రీ అంటే B.Com, B.Sc, B.Tech, మొదలైనవి |
| ఉద్యోగ రకం | పూర్తి సమయం, పార్ట్ టైమ్, కాంట్రాక్ట్, ఇంటర్న్‌షిప్ మొదలైనవి |
| ఉద్యోగ విధులు | అకౌంటింగ్, బ్యాంకింగ్,, మార్కెటింగ్ మొదలైనవి. |
| నైపుణ్యాలను ఎంచుకోండి | కమ్యూనికేషన్ స్కిల్స్, కస్టమర్ సర్వీసెస్ మొదలైనవి |
| ఉద్యోగ వివరాలు | |
| అనుభవం | అవసరమైన అనుభవం |
| జీతం రకం | నెలవారీ / సంవత్సరానికి |
| జీతం ఎంచుకోండి | 10k - 20k |
| ఉద్యోగ స్థానం | మీ ఉద్యోగ స్థానాన్ని ఎంచుకోండి |



5-9-211/101, Chirag Ali Lane, Abids, Hyderabad - 500001

GET IT ON Google Play

Visit our website at http://deet.telangana.gov.in/

Download on the App Store

Scan Now